


మన భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం




శనివారం 10 అక్టోబర్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 2

# శ్రీ వాసవి సేవాసమితి ఆధ్వర్యంలో బతుకమ్మ పాటల పుస్తకముల ఆవిష్కరణ





భానుపురి /సూర్యాపేట ప్రతినిధి

తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే అతి పెద్దపండుగ బతుకమ్మ పండుగ అని శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం,ప్రధాన కార్యదర్శి దేవరశెట్టి నాగరాజు,కోశాధికారి సోమా ప్రవీణ్ కుమార్ తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని మినీ ట్యాంక్ బండ్ పై రాష్ట్ర ఆర్య మహా సభ నాయకులు తప్పి గాంధీ,సూర్యాపేట పట్టణ అధ్యక్షులు బెలి దే శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కలకోట లక్ష్మయ్య లతో కలిసి నూతనము గా తయారు చేయించిన బతుకమ్మ పాటల పుస్తకాలను ఆవిష్కరించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ గత 9 సంవత్సరముల క్రితం వనపర్తికి చెందిన పూరి సురేష్ శెట్టి స్థాపించిన శ్రీ వాసవి సేవాసమితి అనే స్వచ్ఛంద సంస్థ సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనముగా ఏర్పాటు చేసి ఆధ్యాత్మిక ,సామాజిక కార్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అందులో భాగంగా బతుకమ్మ పండుగను పురస్కరించుకొని భక్తుల సహకారంతో గత 4 ఏండ్లుగా ప్రతి ఏడాది 1000 పుస్తకాలు ముద్రించి ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.శ్రీ వాసవి సేవాసమితి ద్వారా మున్ముందు ఎన్నో సామాజిక, ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిరంతరం నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజ సేవ లో పాల్గొనే ఆసక్తి గల ఉత్సాహవంతులు సభ్యులుగా చేరవచ్చు అని తెలిపారు. బతుకమ్మ పుస్తకాలు కావలసిన వారు శ్రీ వాసవి సేవాసమితి సభ్యులను సంప్రదించాలన్నారు. ఈ పుస్తక రూప కల్పనకు సహరించిన మిత్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులకు శుభాకాంక్షలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో శ్రీ వాసవి సేవాసమితి దేవరశెట్టి సత్య నారాయణ, కలకోట నర్సయ్య, కర్నాటి కృష్ణ, సోమ వెంకటేశ్వర్లు,సోమ సుమన్, బచ్చు శ్రీనివాస్, చల్ల సత్యనారాయణ, నూనె యుగంధర్ ,సోమ శ్రీశైలం,దేవరశెట్టి ఉమా రాణి,కలకోట అనిత, లకుమారపు పద్మ, వీరవెల్లి ఉమ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఈనెల 11 నుండి దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు




భానుపురి/ సూర్యాపేట కల్చరల్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో ఈనెల 11 ఆదివారం నుండి ఈ నెల 20 మంగళవారం విజయదశమి వరకు దేవి శరన్నవరాత్రి ఉత్సవముల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు శ్రీ సంతోషిమాత దేవాలయం అధ్యక్ష కార్యదర్శులు బ్రాహ్మ0డ్లపల్లి మురలీధర్, పబ్బ ప్రకాశరావు లు తెలిపారు. శుక్రవారం దేవాలయంలోని ఆధ్యాత్మిక గ్రంథాలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవముల కరపత్రాలను కమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా రోజుకొక రీతిలో అమ్మవారు కనకదుర్గ మాతగా భక్తులకు దర్శనం ఇవ్వనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ప్రతిరోజు ఉదయం నవరాత్రుల సందర్భంగా అలంకరణకు సహకరించిన భక్తులకు కుంకుమ పూజలతో పాటు ఉదయం సాయంత్రం చండీ హోమం రుద్ర హోమం నిర్వహించనున్నట్లు తెలిపారు. 10 రోజులపాటు దేవాలయంలో కలశం ఏర్పాటు చేసి భవాని దీక్ష పూజలు కూడా నిర్వహించినట్లు తెలిపారు. అంతే కాకుండా బ్రాహ్మణ ముత్తయిదువకు ప్రతిరోజు సుహాసిని పూజ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీ అన్నపూర్ణాదేవి అలంకరణ సందర్భంగా అన్నదాన కార్యక్రమం తో పాటు మూలా నక్షత్రం శ్రీ సరస్వతి దేవి అమ్మవారి అలంకరణ రోజున ఉదయం చిన్నారులకు అక్షరాభ్యాసములు సాయంత్రం విద్యార్థిని విద్యార్థులకు విద్యాభివృద్ధికి సరస్వతి పూజలు నిర్వహించినట్లు తెలిపారు. అక్టోబర్ 20 విజయదశమి సందర్భంగా జమ్మిగడ్డ లోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మున్సిపాలిటీ సహకారంతో శమీ పూజ కార్యక్రమం పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 10 రోజులపాటు జరిగే ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాలయం కోశాధికారి కొత్త మల్లికార్జున్ కన్వీనర్ నరేంద్రుని విద్యాసాగర్ రావు ఉపాధ్యక్షులు



బెలిదే అశోక్, సోమ శ్రీశైలం, పాలవరపు రామమూర్తి, తాళ్లపల్లి రామయ్య,సహాయ కార్యదర్శిలు దేవరశెట్టి సోమయ్య, యమ వెంకటేశ్వర్లు, బ్రాహ్మణ పల్లి నాగమణి, శోభ, కక్కిరేణి పద్మ,కర్నాటి సూర్య కళ, మహంకాళి కవిత, కంచర్ల లీల, యమ విజయలక్ష్మి, బచ్చు నీరజ, తల్లాడ రమాదేవి, బొమ్మిడి పద్మ,యమ వీరలక్ష్మి,మంత్రాల పద్మ, పొద్దుటూరు విజయలక్ష్మి, పోతుగంటి సంధ్య, రాజేశ్వరి, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగస్వామ్యం కండి



భానుపురి /సూర్యాపేట టౌన్

అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని నిర్వాహకులు గుండా వెంకన్న, గోపారపు రాజు, నరేంద్రుని విద్యాసాగర్ రావు లు తెలిపారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో శంకర్ విలాస్ సెంటర్ రిలయన్స్ ట్రెండ్స్ ఎదురుగా గత ఐదు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న మహాలయ అమావాస్య అన్నదాన కార్యక్రమం కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. గత ఐదు సంవత్సరాలుగా మహాలయ అమావాస్య సందర్భంగా దాతల సహకారంతో అన్నప్రసాద వికరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథిగా ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్ష్మాది, కౌన్సిలర్ వెలుగు వెంకన్న, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బెలిదె శ్రీనివాసులు హాజరవుతారని తెలిపారు.నేడు మధ్యాహ్నం 12 గంటలకు వేద పండితుల ఆశీర్వాదంతో కార్యక్రమం మొదలవుతుందని, అనంతరం అన్న ప్రసాద వితరణ నిర్వహిస్తామని వారు అన్నారు. ఇది తరతరాలుగా వస్తున్న టువంటి కార్యక్రమం, మన పూర్వీకులను స్మరించుకుంటూ వారి పేరున అన్నదానం చేస్తే మనకు కుటుంబానికి మేలు జరుగుతుందని,అదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ ఈ కార్యక్రమాన్ని సూర్యాపేట పట్టణంలో నిర్వహిస్తున్నామని వారు తెలిపారు.

# తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

భానుపురి /సూర్యాపేట టౌన్

మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులందరికీ తెలంగాణ రాష్ట్ర రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షుడు, తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు, పంతంగి వీరస్వామి గౌడ్. ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా ఉండి ఒక ప్రకటనలో తెలిపారు. శనివారం పితృ అమావాస్యతో ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలతో పాటు ఆదివారం నుంచి ప్రారంభమయ్యే దేవి శరన్నవరాత్రోత్సవాలు ఐక్యతతో, ప్రశాంతవాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎక్కడా లేనివిదంగా ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ తెలంగాణ ఉద్యమంతో ఖండాంతరాలకు విస్తరించిందని తెలిపారు. పోరాడి సాధించిన తెలంగాణలో బతుకమ్మ పండుగకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. ఎంగిలి పువ్వు తో ప్రారంభమయ్యే బతుకమ్మ, దేవీ నవరాత్రుల పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పంతంగి వీరస్వామి గౌడ్ ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ ఆయన బతుకమ్మ, దేవీ శరన్నవరాత్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# బతుకమ్మ, దేవీ నవరాత్రులు ప్రశాంతంగా జరుపుకోవాలి

భానుపురి /సూర్యాపేట టౌన్

మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడపడుచులందరికీ మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. శనివారం పితృ అమావాస్యతో ప్రారంభమయ్యే బతుకమ్మ ఉత్సవాలతో పాటు ఆదివారం నుంచి ప్రారంభమయ్యే దేవి శరన్నవ రాత్రోత్సవాలు ఐక్యతతో, ప్రశాంతవాతావరణంలో జరుపు కోవాలని సూచించారు. ఎక్కడా లేనివిదంగా ప్రకృతిని ఆరాధిస్తూ జరుపుకునే బతుకమ్మ తెలంగాణ ఉద్యమంతో ఖండాంతరాలకు విస్తరించిందని తెలిపారు. పోరాడి సాధించిన తెలంగాణలో బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపునిచ్చి అధికారికంగా నిర్వహించుకునేలా చేసిన ఘనత ఆనాటి మన ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కుతుందన్నారు. ఆనాటి నుంచే బతుకమ్మ పర్వదినాన్ని అధికారికంగా జరుపుకుంటున్నామ న్నారు. ఎంగిలి పువ్వు తో ప్రారంభమయ్యే బతుకమ్మ, దేవీ నవరాత్రుల పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపు కోవాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికీ ఆయన బతుకమ్మ, దేవీ శరన్నవరాత్రోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.



# బుల్లెట్ ట్రైన్ సాధించుకోవడం సూర్యాపేట ప్రజల బాధ్యత

భానుపురి/సూర్యాపేట టౌన్

బుల్లెట్ ట్రైన్ సాధించుకోవడం అనేది సూర్యాపేట జిల్లా ప్రజల హక్కుగా భావించి ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని పద్మశాలి సంఘం సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త అప్పం శ్రీనివాస్ రావు అన్నారు. బుల్లెట్ సాధన దీక్ష 57వ రోజు జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దీక్షలు పాల్గొని వారు మాట్లాడారు. సూర్యాపేటకు మంజూరైన బుల్లెట్ ట్రైన్ అమానుషంగా కుట్రపూరితమైన వ్యక్తులు దారి మళ్ళిస్తుంటే సూర్యాపేట ప్రజలు చేతులు కట్టుకొని కూర్చోకూడదని ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమం బాధ్యతగా భావించాలని కోరారు. ఉద్యమాలు చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న పోరాటపడిమగల సూర్యాపేట పట్టణ ప్రజలకు బుల్లెట్ సాధించుకోవడం పెద్ద పని కాదని కానీ మోసాన్ని ఎప్పుడు పట్టే విధంగా పోరావాట




పట్టాలని కోరారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న సూర్యాపేట పట్టణశీ బుల్లెట్ ట్రైన్ తో ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు వస్తుందని వారు తెలిపారు. ఈ దీక్ష కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాసరావు, తో పాటు చలమల్ల నర్సింహ, యేలె సత్యనారాయణ, దూలం నగేష్, యలగందుల సుదర్శన్, చిలువేరు నరసింహారావు, కడారి బిక్షం, పొన్నం వెంకన్న, భీమనపల్లి వెంకటేశ్వర్లు, కనుకుంట్ల శారదా దేవి, మిట్టకోల సతీష్, చిధిరాల శోభారాణి, మిట్ట కోల యుగంధర్, బాల్నే క్రాంతి,పోట్ల బత్తుల గోవర్ధన్, రుద్ర నారాయణ, జేల్ల సూర్యనారాయణ, చిలుకమ్రి చంద్రమౌళి, పున్న వెంకన్న, కలకుంట్ల అరుణోదయ సాగర్, రాపోలు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ అమలులో సూర్యాపేట జిల్లాకు అరుదైన గౌరవం

భానుపురి/హైదరాబాద్

సమాచార హక్కు చట్టం అమలులో సూర్యాపేట జిల్లా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. పారదర్శకమైన పాలన, వేగవంతమైన సమాచార వేదికగా నిలవడంతో సూర్యాపేటను "ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, శుక్రవారం రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల వారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

**-పారదర్శక పాలనకు దక్కిన గుర్తింపు**

ప్రజాస్వామ్యంలో పౌరులకు సమాచార హక్కు చట్టం ద్వారా వేగవంతమైన, ఖచ్చితమైన సేవలు అందిస్తూ, వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో సూర్యాపేట జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపింది. జిల్లా అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్టీఐ దరఖాస్తులను సమర్థవంతంగా పరిష్కరించడం వల్లే ఈ అరుదైన గుర్తింపు సాధ్యమైందని అధికారులు తెలిపారు.

**-అభినందనల వెల్లువ**

రాష్ట్రంలోనే అత్యుత్తమ జిల్లాగా ఎంపికై అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కు జిల్లా అధికారులు, సిబ్బంది మరియు ప్రజాప్ర



తినిధులు హృదయపూర్వక అభినందనలు తెలిపినారు. అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, సిపిఓ కిషన్, సిఎఫ్ఓ దామోదర్ రెడ్డి, ఆర్టీవో పురుషోత్తమ రెడ్డి, డిపిఆర్ఓ వల్లోజి శ్రీనివాసరావు డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ సిహెచ్.అనిల్ కుమార్, ఇడి ఎస్ సి కార్పొరేషన్ ఉపేందర్, డిఎస్ డిఓ వెంకట్ రెడ్డి, డిఐఇఓ సులోచన రాణీ, జిఎమ్ ఇండస్ట్రీస్ భారతి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బస్వాపూర్ నిర్వాసితులకు అండగా ప్రజా ప్రభుత్వం

**-లప్ప నాయక్ తండా వాసులకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

భానుపురి/యాదగిరిగుట్ట



యాదాద్రి భువనగిరి జిల్లా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం కారణంగా భూములు కోల్పోయిన లప్ప నాయక్ తండా నిర్వాసితులకు పునరావాసం కల్పిం చడంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా యాద ిగిరిగుట్ట మండలం దాతర్‌పల్లి గ్రామ సమీపంలో నిర్వహించిన ఇంటి స్థలాల పట్టాల పంపిణీ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని లబ్ధిదారులకు శుక్రవారం ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం కారణంగా భూములు కోల్పోయిన లప్ప నాయక్ తండా నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి సంక్షేమం, పునరావాసానికి ప్రాధాన్య తనిస్తూ ముం దుకు సాగుతామని తెలిపారు. ప్రాజెక్టుల నిర్మాణంతో ప్రాంత అభివృద్ధి సాధించడంతో పాటు, ఆ ప్రాజెక్టుల కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసిత కుటు ంబాలకు తగిన న్యాయం చేయడం, వారికి నివాస వసతి కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. గతంలో నష్టపరిహారం కోసం లప్పనాయక్ తండా వాసులు ఉద్యమిస్తున్న సమయంలో కూడా అన్న దానం పెట్టించి మద్దతు తెలియజేశామను ఇప్పటి ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క , పాదయాత్ర లో బాగంగా మీకు న్యాయం చేస్తామన్న హామీ మేరకు, నష్టపరిహారం తో ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహ కారం తీసుకొని ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రత్యేక కోట ఇస్తామన్నారు. భూములు కోల్పోయిన కుటుం బాలు ఆందోళన చెందకుండా, వారికి భరోసా కల్పించి, గౌరవప్రదమైన జీవనం కొనసాగించేందుకు అవసరమైన పునరావాస చర్యలు చేపట్టడం ముఖ్య మని అన్నారు. లప్ప నాయక్ తండా వాసులకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీ చేయడం ద్వారా వారు తమ సొంత ఇంటి నిర్మాణానికి ముందడుగు వేసే అవ కాశం కలుగుతుందని తెలిపారు ఇల్లు ఇవ్వటమే కాకుండా మినీ బంజారాహిల్స్ లాగా మారుస్తా మన్నారు. ఇక్కడ ఇల్లు నిర్మాణం అయ్యాక మాత్రమే తండా లో కాళీ చేయిస్తామని.. తండా కాళీ చేయి ంచక మాత్రమే టిఎం సి పెంచు తామన్నారు రూ.26.50 కోట్లతో పునరావాసం, 250 ప్లాట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగు ణంగా పరిష్కార మార్గాలను అన్వేషించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు చేపట్టే క్రమంలో నిర్వాసితుల సంక్షేమాన్ని విస్మరిం చకుండా, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ, అర్హులైన ప్రతి నిర్వాసిత కుటుంబానికి పునరావాస ఫలాలు అందేలా కృషి చేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ, యాదగిరిగుట్ట ఎం ఆర్ ఓ,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లప్ప నాయక్ తండా గ్రామస్తులు, నిర్వాసిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ

**-ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్**

భానుపురి/యాదాద్రి భువనగిరి :



యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ శుక్రవారం యాదగిరిగుట్ట మండలం సైదాపూర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను సందర్శించి, అక్టోబర్ 21న నిర్వహించనున్న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కార్య క్రమాన్ని గౌరవప్రదంగా, క్రమబద్ధంగా నిర్వహిం చేందుకు అవసరమైన ఏర్పాట్లపై పోలీస్ అధికా రులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరేడ్ నిర్వహణ, బందోబస్తు, వేదిక ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాలు, కార్యక్రమానికి హాజరయ్యే అతి థులకు అవసరమైన ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు.పోలీస్ అమరవీరుల త్యాగా లను స్మరించుకునే ఈ కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహిం చేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వ యంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు.శాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా సర్పంచ్ మంత్రి సంధ్య మాట్లాడుతూ తెలంగాణ ఆడప డుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు దోహదప డతాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో బతుకమ్మ పండుగ వైభవాన్ని చాటుతూ, మహిళలు ఐకమ త్యంతో వేడుకల్లో పాల్గొని ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకోవాలన్నారు.

# నేటినుంచి బతుకమ్మ వేడుకలు.. రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఏర్పాట్లు

భానుపురి/హైదరాబాద్

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగ 'బతుకమ్మ' సంబరాలు రేపటి (పెత్తరామాస/ఎంగిలిపూల బతుకమ్మ) నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లను పూర్తి చేసింది. తెలంగాణ ఆడపడుచులు తంగేడు, గునుగు, చామంతి, బంతి తదితర తీరొక్క పూలతో రంగురంగుల బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను కొలుస్తూ సంప్రదాయ పాటలతో ఆడిపాడేందుకు సిద్ధమయ్యారు. గ్రామ గ్రామాన, పట్టణాల్లో పండుగ వాతావరణం ఉట్టిపడేలా అన్ని జిల్లాల్లో అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. బతుకమ్మ నిమజ్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద పారిశుధ్యం, విద్యుత్ దీపాలు, బారికేడ్లు, గజ ఈతగాళ్లతో పాటు మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా షీటీమ్స్, సీసీటీవీల నిఘాను ఏర్పాటు చేశారు.

**-18న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ వేడుకలు**

పండుగ ముగింపు రోజైన ఈ నెల 18న జరిగే 'సద్దుల బతుకమ్మ' వేడుకలను హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ప్రభుత్వం అత్యంత శోభాయమానంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం నుంచి ట్యాంక్‌బండ్ వరకు మహిళలతో భారీ బతుకమ్మ ర్యాలీ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. వందలాది మంది కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు, కళ్ళు మిరుమిట్లు గొలిపే విద్యుత్ అలంకరణలు, బాణసంచా కాల్పులు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ పరిసర ప్రాంతాల్లో వేలాదిగా తరలివచ్చే మహిళలు, సందర్శకుల కోసం ప్రత్యేక రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు.




ట్యాంక్‌బండ్‌తో పాటు బతుకమ్మ ఘాట్,నెక్లెస్ రోడ్‌వద్ద ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం సాగేలా విస్తృత ఏర్పాట్లు చేశారు. మరోవైపు, రవీంద్రభారతితో పాటు ప్రధాన పర్యాటక ప్రాంతాల్లో 10 రోజుల పాటు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. తెలంగాణ గౌరవాన్ని, ఆడపడుచుల ఆనందోత్సాహాలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేలా బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే అధికారులను ఆదేశించింది.

# ఈదులూరులో ఉచిత వైద్య పరీక్షల శిబిరం

**-పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం:**

**-లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కే.వి. ప్రసాద్**

భానుపురి/కట్టంగూర్,

మండలంలోని ఈదులూరు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో చిక్కు రంగయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు చిక్కు శేఖర్, శేఖర్, చిక్కు సతీష్ లో సహకారంతో శుక్రవారం ఉచిత డయాబెటిస్, కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో భాగంగా మధుమేహ పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ పీఎంజేఎఫ్ కే.వి. ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఆరోగ్య పరీక్షలను ఉచితంగా అందించడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన చికిత్స పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. మధుమేహం, కంటి సమస్యల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు లయన్స్ క్లబ్ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సభ్యులు, బోర్డు సభ్యులు, స్థానికులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహించడం ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువవుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి పలువురు లయన్స్ క్లబ్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంటి ఆపరేషన్లు 43 మందికి రిఫర్ చేసి చేశారు. అందులో 24 మందిని స్పాట్లో ఆపరేషన్కు తీసుకెళ్లినారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్‌పర్సన్ లయన్ దెంకల సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ జీఎల్‌టీ జాయింట్ కోఆర్డినేటర్ లయన్ శంభులింగారెడ్డి యెర్ర, ఈదులూరు గ్రామ సర్పంచ్ విప్పలపల్లి అనితా శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు గుడిపాటి శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి మంగదుడ్ల శ్రీనివాస్, కోశాధికారి కల్లూరి వెంకటేశ్వర్లు, క్లబ్



అడ్వైజర్ రెడ్డిపల్లి సాగర్, చార్టర్ ప్రెసిడెంట్ చిక్కు శేఖర్, క్లబ్ సభ్యులు కడవేరు మల్లికార్జున్ గోశిక ఉమాపతి. శ్రీపాద నందకుమార్. బొడ్డుపల్లి వెంకన్న. మన్నెం అంజయ్య. శ్యామల తుకారాం. పున్నసుందర్. మాదగోని రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.

# బుల్లెట్ ట్రైన్ సాధించుకోవడం సూర్యాపేట ప్రజల బాధ్యత

/సూర్యాపేట టౌన్అక్టోబర్ 9

బుల్లెట్ ట్రైన్ సాధించుకోవడం అనేది సూర్యాపేట జిల్లా ప్రజల హక్కుగా భావించి ఉద్యమాలను ఉధృతం చేయాల్సిన అవసరం ఉందని పద్మశాలి సంఘం సీనియర్ నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త అప్పం శ్రీనివాస్ రావు అన్నారు. బుల్లెట్ సాధన దీక్ష 57వ రోజు జిల్లా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో దీక్షలు పాల్గొని వారు మాట్లాడారు. సూర్యాపేటకు మంజూరైన బుల్లెట్ ట్రైన్ అమానుషంగా కుట్రపూరితమైన వ్యక్తులు దారి మళ్ళిస్తుంటే సూర్యాపేట ప్రజలు చేతులు కట్టుకొని కూర్చోకూడదని ప్రతి ఒక్కరూ ఈ ఉద్యమం బాధ్యతగా భావించాలని కోరారు. ఉద్యమాలు చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్న పోరాటపడిమగల సూర్యాపేట పట్టణ ప్రజలకు బుల్లెట్ సాధించుకోవడం పెద్ద పని కాదని కానీ మోసాన్ని ఎప్పుడు పట్టే విధంగా పోరావాట




పట్టాలని కోరారు. అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతున్న సూర్యాపేట పట్టణశీ బుల్లెట్ ట్రైన్ తో ప్రపంచ స్థాయిలో మంచి గుర్తింపు వస్తుందని వారు తెలిపారు. ఈ దీక్ష కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా అధ్యక్షులు అప్పం శ్రీనివాసరావు, తో పాటు చలమల్ల నర్సింహ, యేలె సత్యనారాయణ, దూలం నగేష్, యలగందుల సుదర్శన్, చిలువేరు నరసింహారావు, కడారి బిక్షం, పొన్నం వెంకన్న, భీమనపల్లి వెంకటేశ్వర్లు, కనుకుంట్ల శారదా దేవి, మిట్టకోల సతీష్, చిధిరాల శోభారాణి, మిట్ట కోల యుగంధర్, బాల్నే క్రాంతి,పోట్ట బత్తుల గోవర్ధన్, రుద్ర నారాయణ, జేల్ల సూర్యనారాయణ, చిలుకమర్రి చంద్రమౌళి, పున్న వెంకన్న, కలకుంట్ల అరుణోదయ సాగర్, రాపోలు ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీఐ అమలులో సూర్యాపేట జిల్లాకు అరుదైన గౌరవం

హైదరాబాద్అక్టోబర్ 9

సమాచార హక్కు చట్టం అమలులో సూర్యాపేట జిల్లా రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచింది. పారదర్శకమైన పాలన, వేగవంతమైన సమాచార వేదికగా నిలవడంతో సూర్యాపేటను "ఉత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, శుక్రవారం రాష్ట్ర గవర్నర్ శివప్రతాప్ శుక్ల వారి చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.

**-పారదర్శక పాలనకు దక్కిన గుర్తింపు**

ప్రజాస్వామ్యంలో పౌరులకు సమాచార హక్కు చట్టం ద్వారా వేగవంతమైన, ఖచ్చితమైన సేవలు అందిస్తూ, వినతులను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో సూర్యాపేట జిల్లా యంత్రాంగం ప్రత్యేక చొరవ చూపింది. జిల్లా అధికారులు ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి ఆర్టీఐ దరఖాస్తులను సమర్థవంతంగా పరిష్కరించడం వల్లే ఈ అరుదైన గుర్తింపు సాధ్యమైందని అధికారులు తెలిపారు.

**-అభినందనల వెల్లువ**

రాష్ట్రంలోనే అత్యుత్తమ జిల్లాగా ఎంపికై అవార్డు అందుకున్న జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్‌కు జిల్లా అధికారులు, సిబ్బంది మరియు ప్రజాప్ర



తినిధులు హృదయపూర్వక అభినందనలు తెలిపినారు. అదనపు కలెక్టర్ బి.హరిసింగ్, అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, సిపిఓ కిషన్, సిఎఫ్ఓ దామోదర్ రెడ్డి, ఆర్టీవో పురుషోత్తమ రెడ్డి, డిపిఆర్ఓ వల్లోజి శ్రీనివాసరావు డిడి అడల్ట్ ఎడ్యుకేషన్ సిహెచ్.అనిల్ కుమార్, ఇడి ఎస్ సి కార్పొరేషన్ ఉపేందర్, డిఎస్ డిఓ వెంకట్ రెడ్డి, డిఐఇఓ సులోచన రాణీ, జిఎమ్ ఇండస్ట్రీస్ భారతి, అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బస్వాపూర్ నిర్వాసితులకు అండగా ప్రజా ప్రభుత్వం

**-లప్ప నాయక్ తండా వాసులకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య**

యాదగిరిగుట్ట అక్టోబర్ 9



యాదాద్రి భువనగిరి జిల్లా బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం కారణంగా భూములు కోల్పోయిన లప్ప నాయక్ తండా నిర్వాసితులకు పునరావాసం కల్పిం చడంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా యాద గిరిగుట్ట మండలం దాతర్‌పల్లి గ్రామ సమీపంలో నిర్వహించిన ఇంటి స్థలాల పట్టాల పంపిణీ కార్యక్ర మంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పాల్గొని లబ్ధిదారులకు శుక్రవారం ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య మాట్లాడుతూ బస్వాపూర్ రిజర్వాయర్ నిర్మాణం కారణంగా భూములు కోల్పోయిన లప్ప నాయక్ తండా నిర్వాసితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని, వారి సంక్షేమం, పునరావాసానికి ప్రాధాన్య తనిస్తూ ముం దుకు సాగుతామని తెలిపారు. ప్రాజెక్టుల నిర్మాణంతో ప్రాంత అభివృద్ధి సాధించడంతో పాటు, ఆ ప్రాజెక్టుల కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసిత కుటు ంబాలకు తగిన న్యాయం చేయడం, వారికి నివాస వసతి కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. గతంలో నష్టపరిహారం కోసం లప్పనాయక్ తండా వాసులు ఉద్యమిస్తున్న సమయంలో కూడా అన్న దానం పెట్టించి మద్దత్తు తెలియజేశామను ఇప్పటి ఉప ముఖ్యమంత్రి బట్టివిక్రమార్క , పాదయాత్ర లో బాగంగా మీకు న్యాయం చేస్తామన్న హామీ మేరకు, నష్టపరిహారం తో ఇళ్ల స్థలాలు కూడా ఇవ్వడం జరిగిందని అన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహ కారం తీసుకొని ఇందిరమ్మ ఇళ్ల విషయంలో ప్రత్యేక కోట ఇస్తామన్నారు. భూములు కోల్పోయిన కుటుం బాలు ఆందోళన చెందకుండా, వారికి భరోసా కల్పించి, గౌరవప్రదమైన జీవనం కొనసాగించేందుకు అవసరమైన పునరావాస చర్యలు చేపట్టడం ముఖ్య మని అన్నారు. లప్ప నాయక్ తండా వాసులకు ఇంటి స్థలాల పట్టాల పంపిణీ చేయడం ద్వారా వారు తమ సొంత ఇంటి నిర్మాణానికి ముందడుగు వేసే అవ కాశం కలుగుతుందని తెలిపారు ఇల్లు ఇవ్వటమే కాకుండా మినీ బంజారాహిల్స్ లాగా మారుస్తా మన్నారు. ఇక్కడ ఇల్లు నిర్మాణం అయ్యాక మాత్రమే తండా లో కాళీ చేయిస్తామని.. తండా కాళీ చేయి ంచక మాత్రమే టిఎం సి పెంచు తామన్నారు రూ.26.50 కోట్లతో పునరావాసం, 250 ప్లాట్స్ పంపిణీ చేసినట్లు తెలిపారు. ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగు ణంగా పరిష్కార మార్గాలను అన్వేషించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అభివృద్ధి పనులు చేపట్టే క్రమంలో నిర్వాసితుల సంక్షేమాన్ని విస్మరిం చకుండా, వారికి న్యాయం జరిగేలా కృషి చేస్తామని భరోసా ఇచ్చారు. ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ, అర్హులైన ప్రతి నిర్వాసిత కుటుంబానికి పునరావాస ఫలాలు అందేలా కృషి చేస్తామని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డిఓ, యాదగిరిగుట్ట ఎం ఆర్ ఓ,స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లప్ప నాయక్ తండా గ్రామస్తులు, నిర్వాసిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.

## అక్టోబర్ 21 పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ

**-ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్**

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 9:



యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ శుక్రవారం యాదగిరిగుట్ట మండలం సైదాపూర్‌లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌ను సందర్శించి, అక్టోబర్ 21న నిర్వహించనున్న పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవ కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించారు.ఈ సందర్భంగా కార్య క్రమాన్ని గౌరవప్రదంగా, క్రమబద్ధంగా నిర్వహిం చేందుకు అవసరమైన ఏర్పాట్లపై పోలీస్ అధికా రులకు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పరేడ్ నిర్వహణ, బందోబస్తు, వేదిక ఏర్పాటు, ఇతర మౌలిక సదుపాయాలు, కార్యక్రమానికి హాజరయ్యే అతి థులకు అవసరమైన ఏర్పాట్లను సమన్వయంతో పూర్తి చేయాలని ఆదేశించారు.పోలీస్ అమరవీరుల త్యాగా లను స్మరించుకునే ఈ కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా విజయవంతంగా నిర్వహిం చేందుకు సంబంధిత అధికారులు, సిబ్బంది సమన్వ యంతో పనిచేయాలని ఎస్పీ సూచించారు.శాల ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా సర్పంచ్ మర్రి సంధ్య మాట్లాడుతూ తెలంగాణ ఆడప డుచుల ఆత్మీయతకు, ప్రకృతి ప్రేమకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ విశిష్టతను వివరించారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించడంలో ఇలాంటి వేడుకలు దోహదప డతాయని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో బతుకమ్మ పండుగ వైభవాన్ని చాటుతూ, మహిళలు ఐకమ త్యంతో వేడుకల్లో పాల్గొని ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకోవాలన్నారు.

# నేటినుంచి బతుకమ్మ వేడుకలు.. రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా ఏర్పాట్లు

హైదరాబాద్అక్టోబర్ 9

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పూల పండుగ 'బతుకమ్మ' సంబరాలు రేపటి (పెత్తరామాస/ఎంగిలిపూల బతుకమ్మ) నుంచి అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. తొమ్మిది రోజుల పాటు సాగే ఈ వేడుకల కోసం రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లను పూర్తి చేసింది. తెలంగాణ ఆడపడుచులు తంగేడు, గునుగు, చామంతి, బంతి తదితర తీరొక్క పూలతో రంగురంగుల బతుకమ్మలను పేర్చి, గౌరమ్మను కొలుస్తూ సంప్రదాయ పాటలతో ఆడిపాడేందుకు సిద్ధమయ్యారు. గ్రామ గ్రామాన, పట్టణాల్లో పండుగ వాతావరణం ఉట్టిపడేలా అన్ని జిల్లాల్లో అధికార యంత్రాంగం ఏర్పాట్లు పూర్తి చేసింది. బతుకమ్మ నిమజ్జనం జరిగే చెరువులు, కుంటల వద్ద పారిశుధ్యం, విద్యుత్ దీపాలు, బారికేడ్లు, గజ ఈతగాళ్లతో పాటు మహిళల రక్షణ కోసం ప్రత్యేకంగా షీటీమ్స్, సీసీటీవీల నిఘాను ఏర్పాటు చేశారు.

**-18న ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ వేడుకలు**

పండుగ ముగింపు రోజైన ఈ నెల 18న జరిగే 'సద్దుల బతుకమ్మ' వేడుకలను హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ప్రభుత్వం అత్యంత శోభాయమానంగా నిర్వహించనుంది. ఈ సందర్భంగా తెలంగాణ అమరవీరుల స్మారక స్థూపం నుంచి ట్యాంక్




బండ్ వరకు మహిళలతో భారీ బతుకమ్మ ర్యాలీ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. వందలాది మంది కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు, కళ్ళు మిరుమిట్లు గొలిపే విద్యుత్ అలంకరణలు, బాణ సంచా కాల్పులు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.ట్యాంక్‌బండ్, నెక్లెస్ రోడ్ పరిసర ప్రాంతాల్లో వేలాదిగా తరలివచ్చే మహిళలు, సందర్శకుల కోసం ప్రత్యేక రవాణా సౌకర్యాలు కల్పించడంతో పాటు ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టారు. ట్యాంక్‌బండ్‌తో పాటు బతుకమ్మ ఘాట్,నెక్లెస్ రోడ్‌వద్ద ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం సాగేలా విస్తృత ఏర్పాట్లు చేశారు. మరోవైపు, రవీంద్రభారతితో పాటు ప్రధాన పర్యాటక ప్రాంతాల్లో 10 రోజుల పాటు ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. తెలంగాణ గౌరవాన్ని, ఆడపడుచుల ఆనందోత్సాహాలను ప్రపంచవ్యాప్తంగా చాటిచెప్పేలా బతుకమ్మ సంబరాలను అత్యంత వైభవంగా నిర్వహించాలని ప్రభుత్వం ఇప్పటికే అధికారులను ఆదేశించింది.

# ఈదులూరులో ఉచిత వైద్య పరీక్షల శిబిరం

**-పేద ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయం:**

**-లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ కే.వి. ప్రసాద్**

కట్టంగూర్, అక్టోబర్ 9

మండలంలోని ఈదులూరు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో చిక్కు రంగయ్య జ్ఞాపకార్థం వారి కుమారులు చిక్కు శేఖర్, శేఖర్, చిక్కు సతీష్ లో సహకారంతో శుక్రవారం ఉచిత డయాబెటిస్, కంటి వైద్య పరీక్షల శిబిరాన్ని నిర్వహించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడంతో పాటు, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. శిబిరంలో భాగంగా మధుమేహ పరీక్షలు, కంటి పరీక్షలు నిర్వహించి ప్రజలకు వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లయన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ పీఎంజేఎఫ్ కే.వి. ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయడమే లయన్స్ క్లబ్ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసించే ప్రజలకు ఆరోగ్య పరీక్షలను ఉచితంగా అందించడం ద్వారా వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన చికిత్స పొందే అవకాశం కలుగుతుందని తెలిపారు. మధుమేహం, కంటి సమస్యల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని, క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. సేవా కార్యక్రమాల ద్వారా సమాజంలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించేందుకు లయన్స్ క్లబ్ సభ్యులు చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు.లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ సభ్యులు, బోర్డు సభ్యులు, స్థానికులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు సహకరించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు మరిన్ని నిర్వహించడం ద్వారా ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువవుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరానికి పలువురు లయన్స్ క్లబ్ ప్రతినిధులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కంటి ఆపరేషన్లు 43 మందికి రిఫర్ చేసి చేశారు. అందులో 24 మందిని స్పాట్లో ఆపరేషన్కు తీసుకెళ్లినారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్‌పర్సన్ లయన్ దెంకల సత్యనారాయణ, డిస్ట్రిక్ట్ జీఎల్‌టీ జాయింట్ కోఆర్డినేటర్ లయన్ శంభులింగారెడ్డి యెర్ర, ఈదులూరు గ్రామ సర్పంచ్ విప్పలపల్లి అనితా శ్రీనివాస్, లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ అధ్యక్షులు గుడిపాటి శివప్రసాద్, ప్రధాన కార్యదర్శి మంగదుడ్ల శ్రీనివాస్, కోశాధికారి కల్లూరి వెంకటేశ్వర్లు, క్లబ్



అడ్వైజర్ రెడ్డిపల్లి సాగర్, చార్టర్ ప్రెసిడెంట్ చిక్కు శేఖర్, క్లబ్ సభ్యులు కడవేరు మల్లికార్జున్ గోశిక ఉమాపతి. శ్రీపాద నందకుమార్. బొడ్డుపల్లి వెంకన్న. మన్నెం అంజయ్య. శ్యామల తుకారాం. పున్నసుందర్. మాదగోని రామకృష్ణ. తదితరులు పాల్గొన్నారు.